"యా అల్లా... హే ప్రభూ... ఓ రామా... ఎన్నాళ్ళికెన్నాళ్ళికి ఆనందం..." డింగ్‌డాంగ్ ఎలక్ట్రా నిక్స్ షాపులో అడుగుపెట్టేసరికి వినిపించిన మాట లకి. ఉలిక్కిపడి చుట్టూ చూసాడు ఆనందరావు. అమితాబ్బచ్చన్‌కన్నా అయిదంగుళాల పొడవున్న వామనరావు అంజలించిన హస్తాలతో కేష్‌కౌంటర్లో ఆంజనేయుడిలా కనిపించగానే సెవంటీ ఎమ్ఎమ్ దోశలా వికసించింది ఆనందరావు ముఖం.

ఇదంతా నన్ను చూసిన ఆనందమా... మనిండియా లో అందునా ఆంధ్రాలో మరీ హైదరాబాద్‌లో ఇంత

"ఆ బాగానే వున్నారా ఆనందం... రా.. ఇలా వచ్చి కూర్చో..." అని ఆనందరావుకి కుర్చీ చూపించి "ఒరేయ్ సార్‌కి మజా చెయ్యి" అంటూ షాపులో పని చేసే కుర్రాడిని పురమాయించాడు వామనరావు.

"హబ్బబ్బే... అలాంటిదేం వద్దు రా... అదీ పట్టపగలు... హిహ్హి... బాగోదురా... ఛ ఛ" మజా అనగానే కోఠీ, బస్టాండ్ ప్రక్క గల్లీల్లో అప్పుడప్పుడు కనిపించే అభిసారికలు గుర్తొచ్చి మెలికలు తిరిగిపోయాడు ఆనందరావు.

"కుర్చీలో నల్లులేమైనా ఉన్నాయా... " సీరియస్‌గా అడిగాడు వామనరావు.

"ఓహ్హో...అదా.... హ్హాహ్హాహ్హా నువ్వు నువ్వుమజా అంటేనూ హ్హా హ్హా నాకు వాళ్ళు గుర్తొచ్చి ఓహ్హోహ్హో నవ్వలేకపోతున్నా నా వాయనోయ్ హ్హా హ్హా హ్హా"

"నేనన్నది ఈ మజా గురించి "కూల్‌డ్రింక్ సీసా చేతిలో పెడుతూ కిసుక్కున నవ్వాడు వామనరావు.

ఒక్కసారిగా నవ్వు ఆగిపోయి

# ఆవంతే!

ఇంద్రగంటి లక్ష్మీనారాయణ

పరమత సహనంగల గొప్ప వ్యక్తి ఎవరో అనుకున్నా! నువ్వేనా వామనం... బాగున్నావా" అంటూ పలుకరించాడు ఆనందరావు తన ప్రాణస్నేహితుడు వామనరావుని.

●●●

అరవై కిలోమీటర్ల వేగంతో పరుగెత్తి బాత్రూంలో దూరి ధడాలున తలుపేసుకున్నాడు ఆనందరావు. షవర్ కింద తలపెట్టిన పది నిముషాలకిగాని తేరుకోలేకపోయాడు....

●●●

"లేవే.." తెల్లబోతూ అన్నాడు ఆనందరావు.

"మరెందుకలా మెలికలు తిరిగిపోతున్నావు"

మాడిపోయిన ద్రోశలా తయారయ్యింది ఆనందావు ముఖం.


రెండు గుక్కల్లో కూల్‌డ్రింక్ ఖాళీ చేసి "నాకో కలర్ టీవీ కావాలోయ్ వాయిదాల పద్ధతి మీద... " వీలైనంత గంభీరంగా వుండడానికి ప్రయత్నిస్తూ అన్నాడు ఆనందరావు.

"కొంత డబ్బు ఇప్పుడివ్వాలి... మిగిలిన మొత్తం పది వాయిదాల్లో తీర్చెయ్యాలి. ఇద్దరు షూరిటీ వుండాలి. "ఎటో మాస్తూ పాఠం అప్పచెప్పినట్లు వల్లించాడు వామనరావు.

"నాకు తెలుసోయ్ అందుకే ముందు జాగ్రత్తగా కొంత డబ్బు తెచ్చాను. షూరిటీ రేపు మా కొలిగ్స్‌తో ఇప్పిస్తాను..అందుచేత త్వరగా టీవీ ఇచ్చెయ్యమ్మా.. " కొంటెగా చూస్తూ అడిగాడు ఆనందరావు.

"ఛీ చిలిపి నీకంతా తొందరే... నువ్వేమీ మారలేదు." ఆనందరావు బుగ్గల్ని గట్టిగా గిల్లేస్తూ అన్నాడు వామనరావు.

"ఏమైతేనేం మొత్తంమీద టీవీ రిక్షాలో వేసుకుని విజయగర్వంతో ఇంటిముఖం పట్టాడు ఆనందరావు. మండుతున్న బుగ్గల్ని తడుముకుంటూ!!




ఆనందరావు ఎక్కిన రిక్షా అల్లంత దూరంలో వుండగానే చూసి వీధిలోంచి ఇంట్లోకి పరుగెత్తి "అమ్మా... అమ్మా.. నాన్నగారుపోయారే" అంటూ కమల చెంగు పట్టుకుని లాగాడు ఆనందరావు పుత్రరత్నం కిట్టిగాడు.

"అబ్బ సరేలేరా గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్ అవీ బోలెడొస్తాయి. అవన్నీ మనకేగా..." వంట పనిలో నిమగ్నమైవున్న కమల పరాకురా అంది.

"అది కాదే అమ్మా... నాన్న... నాన్న టీవీ పట్టుకుపోతున్నారే" ఆయాసంతో ఒగరుస్తూ అన్నాడు వాడు.

వాడన్నీ రివర్స్‌గేర్‌లో తిరగేసి మాట్లాడతాడన్న విషయం చటుక్కున గుర్తుకువచ్చి "హెంటి టీవీ పట్టుకొస్తున్నారా నిజమే" అంటూ గబగబా హాల్లోకొచ్చింది కమల. అప్పటికే టీవీని జాగ్రత్తగా ఓ మూల పెట్టించి రిక్షావాడికి డబ్బులిచ్చి పంపించేసాడు ఆనందరావు.

"హేవండీ.. టీవీ కొనుక్కొచ్చారా" పట్టలేని ఆశ్చర్యంతో అడిగింది కమల.

"లేదుకొట్టుకొచ్చాను" సీరియస్‌గా సమాధానం చెప్పాడు ఆనందరావు

"హబ్బ... జోకులెయ్యకండి... ఇంతకీ కలరేనా"

"అలాంటిలాంటి కలరా.. ఈస్ట్‌మన్ కలర్. ఈ టీవీ సొంతదారుకి గర్వం... ఇరుగుపొరుగులకి ఈర్ష్య" ఊరిస్తూ అన్నాడు ఆనందరావు.

"యా.. యా" గట్టిగా అరుస్తూ కాళ్ళ దగ్గరున్న టీపాయ్‌ని ఈడ్చి తన్నింది కమల. ఆ దెబ్బకి టీపాయ్ గింగిరాలు తిరుగుతూ వెళ్లి అప్పుడే బయలుదేరిన రిక్షాలో పడింది.

"ఏడుకొండలసామీ.. నా మీద దయ కలిగి ఇలా టీపాయ్ పడేసావా సామీ.. సల్దిగంజి మిరపకాయలూ దాచుకోడం కట్టవైపోతన్నాది ఎక్కడెట్టినా సీమలట్టేత్తన్నాయి... ఆ సేత్తోనే ఓ ఫ్రిజ్జు కూడా పడేత్తే నీ ఉండిలో ఓ రూపాయేత్తాను సావీ" ఆకాశం వైపు చూసి మొక్కుతూ రయిన్నా లాగించేసాడు రిక్షావాడు.

"హేయ్ అబ్బీ... రిక్షా అబ్బీ... ఆ టీపాయ్ నాది...ఆగు ఆగు"

అంటూ వాడి వెనుక కొంత దూరం పరుగెట్టి వాడు అందకపోవడంతో 'విక్షేపంలాంటి టీపాయ్ పట్టుకుపోయాడు పుండాకోర్ వెధవ... ముచ్చటపడి రోజ్‌వుడ్‌తో చేయించాను'' గొణుక్కుంటూ ఇంట్లో అడుగుపెట్టీ పెట్టగానే కమల అడిగింది

''టీవీ ఎక్కడ పెట్టమంటారండీ''

''నీ నెత్తిన పెట్టుకుని ఆ మూలన నిటారుగా నిలబడవే స్టాండ్ కొనే ఖర్చయినా తప్పుతుంది'' చిరాగ్గా అన్నాడు ఆనందరావు.

''హబ్బ చిలిపి నెత్తిమీద టీవీ పెట్టుకుని నిలబడితే నేనెలా చూస్తాను టీవీ... ''చీరకొంగు వేళ్ళతో చుడుతూ మెలికలు తిరిగిపోతూ అంది కమల.

''హే భగవాన్....'' జుత్తు పీక్కుంటూ గట్టిగా అరిచాడు ఆనందరావు.

''మీ బావమరిదినాండి పిలుస్తున్నారు... వాడీ వూళ్లో ఎక్కడున్నాడండీ మీ మతిమరుపు మండ... వాడూ... గుంటూర్లో గోంగూర పచ్చడి వ్యాపారం చేసుకుంటున్నాడు కదా...''

అరవై కిలోమీటర్ల వేగంతో పరుగెత్తి బాత్రూంలో దూరి ధడాలున తలుపేసుకున్నాడు ఆనందరావు. షవర్ కింద తలపెట్టిన పది నిముషాలకిగాని తేరుకోలేకపోయాడు. ఈ ఇల్లుకన్న బాత్రూమే బెస్టు ప్రశాంతంగా వుంది...'' అనుకుంటూ నెమ్మదిగా ఓ గంటసేపు స్నానంచేసి హుషారుగా ఈలపాట పాడుతూ బయటపడ్డాడు.

''హ్రే మనూరికి పుష్కరాలొచ్చాయా ఏవిటి'' ఇంటినిండా ఉన్న ఆడంగుల్ని చూస్తూ ఆశ్చర్యపోయాడు ఆనందరావు.

''అది కాదండి.. ఇన్నాళ్లూ మనింట్లో టీవీలేదని ఈ కాలనీలో వాళ్ళంతా చాటుమాటుగా చెవులు కొరుక్కునేవారు కదా... అందుకని మన టీవీ వాళ్ళందరికీ చూపించాలని మీ జేబులో. అయిదొందలు తీసి పార్టీ ఇస్తున్నాను..ఈ కాలనీ మొత్తానికి మనదే ఫస్ట్ కలర్ టీవీ నాకెంత గర్వంగా వుందో....''. తిప్పుకుంటూ అంది కమల.

నెలసరి వెచ్చాలకోసం ఉంచిన డబ్బు ఖర్చయిపోయిందనగానే 'హతవిధీ' అంటూ కూలబడ్డాడు ఆనందరావు.

కొత్తలో కొన్నాళ్ళపాటు ఆనందరావు కూడా ఆనందంగానే చూసేవాడు టీవీ కార్యక్రమాలు. పిల్లలిద్దరూ కేరింతలు కొడుతూంటే భార్యాపిల్లల్ని పక్కన కూర్చోబెట్టుకుని ఇంట్లో కలర్ టీవీ కార్యక్రమాలు చూడడం సరదాగానూ, గర్వంగానూ వుండేది.

ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించే అత్యద్భుతమైన కార్యక్రమాల్ని గుడ్లనీరు కుక్కుకుంటూ చూడవలసి రావడంతో కొద్దిరోజుల్లోనే జీవితం మీద అదోలాంటి విరక్తి మొదలయింది ఆనందరావుకి. అసలు ప్రోగ్రాం అయిదు నిముషాలుంటే ప్రకటనలు పదిహేను నిముషాలుండేది. కాదేది కవిత కనర్హమన్నట్లు ప్రకటనల్లో రాని వస్తువే లేదు. మురికి గుడ్డల దగ్గర్నుంచి ముష్టివిప్పలదాకా గుండుసూది దగ్గర్నుంచి గోంగూరపచ్చడిదాకా ప్రతి వస్తువు ప్రకటనల్లో చోటుచేసుకునేదే. వచ్చిన చిక్కల్లా ఏమిటంటే ఎన్నాళ్ళయినా ఎన్నేళ్ళయినా అవే ప్రకటనలు. సంగీతం దగ్గర్నుంచి సైడ్ అట్రాక్షన్స్ వరకూ అన్నీ కంఠతా వచ్చేసాయ్ పిల్లలకి కూడా.



మాచ్

''అదేంట్రా రామూ? ఇంత తొందరగా వచ్చావ్? ఇవాళ స్కూల్ లేదా?''

''వుంది నాన్నా. కానీ క్రికెట్ మాచే వాయిదా పడింది''

''???''

—కె.ఎల్.నారాయణ (నేరేడ్‌మెట్)

ఆఫీసు వదిలి ఆనందరావు సాయంత్రం ఇంట్లో అడుగుపెట్టేసరికల్లా 'తేనెబంక పురుగులూ పట్టుబంక పురుగులూ, జిగట పురుగుల నశించాలంటే డికోలక్స్ కీటక నాశినే వాడండి'' అంటూ స్వాగతం చెప్పేది టీవీ. ఇక ఆ ప్రకటనల్లో ఎన్నిరకాల పురుగులో.వాటి జీవన విధానాలూ, వాటి పెళ్లిపెటాకులూ వాటి లైంగిక జీవితాలూ వాటిశ్రార్ధం సర్వస్వమూ చూపించేవారు.

ఆనందరావు సరిగ్గా భోజనానికి కూర్చునేసరికల్లా మొదలయ్యేది ''పేడా పెంటా'' వ్యవసాయ కార్యక్రమం. ఇక అందులో రకరకాలు.. లాభసాటిగా పందుల పెంపకం.. పశువుల పేడతో లాభసాటి వ్యాపారం బోర్లన్ని మొక్కలూ వాటి పెంపకాలు వాటి కొచ్చే తెగుళ్లు.. హబ్బో ఎన్నని చెప్పాలి? ఇక ఆ కార్యక్రమాల్ని స్పాన్సర్ చేసేవాళ్ళ ప్రకటనలయితే రెండు కళ్ళు చాలనంత సుందరం!!

''కాసేపు ఆ టీవీ కట్టకూడదూ' ' అంటూ విసుక్కునేవాడు.

''హయ్యో మీ మతిమండ అందులో వచ్చేవన్నీ అలాంటివేకదండి'' అంటూ కిసుక్కున నవ్వేది కమల.


రాత్రి టీవీ స్టేషన్ మూసేసేదాకా కళ్లు పత్తకాయల్లా చేసుకుని టీవీ ముందు కూర్చునేది కమల. పిలిచి పిలిచి విసుగేసి నిద్దరోయేవాడు ఆనందరావు. ఇక రాత్రంతా ఆనందరావుకి ఒకటే కలలు... ఆ కలల నిండా భయంకరమైన టీవీ ప్రకటనలే... గుండెల దడదడలాడేవి ఆనందరావుకి

ఆఫీసులో ఓరోజు ఆనందరావుని పిల్చి ముక్కచీవాట్లేసాడు మేనేజర్ మేకానందం.

''ఈ మధ్య నీకు పరధ్యానం ఎక్కువవుతోంది. ఆఫీసు పనంతా గత్తరబిత్తరగా చేసి పడేస్తున్నావు.ఏంటి సంగతి'' అంటూ గద్దించాడు.

''ఏంటి సంగతీ'' అన్న మాట వినపడగానే చటుక్కున ''పాప ఏడ్చింది'' అన్నాడు ద్వారం వైపు చూస్తూ.

దాంతో అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డాడు. మేనేజర్ మేకానందం







కోడలు

''పక్కింటావిడతో చీటికి మాటికి తగూ పెట్టుకుంటున్నావ్ ట? ఎందుకే?''

''ఆవిడలో మీ అమ్మగారి పోలికలు కనిపిస్తుంటేనూ...''

—పద్మశ్రీ (మాణిక్యారం)





ఆర్డర్

"ఏవోయ్ సర్వరూ? నువ్వీ హోటల్లో చేరి ఎన్నాళ్ళయింది?"

"నెలన్నర సార్—"

"అయితే నేను ఆర్డరిచ్చింది నీకు కాదన్నమాట?"

"ఆ...???"

—ఎం.వి.కిరణ్ కుమార్ (విజయవాడ)

"నన్ను వేళాకోళం చేస్తావా నిన్ను సస్పెండ్ చేస్తానంటూ

"అది కాదుసార్ అదీ టీవీలో అడ్వటయిజ్ మెంట్ సార్. ఏదో అలవాట్లో పొరపాటుగా అనేసాను సారీ..." అంటూ అతన్ని శాంతపరిచే సరికి ఆనందరావు తల ప్రాణం తోకకొచ్చింది.

మేనేజర్ రూంలోంచి బయట కురాగానే సూపర్నెంట్ అడిగాడు

"ఏమిటబ్బాయ్ ముఖం వెల్లవేసిన ట్లు తెల్లగా వుంది. ఏమిటి సంగతి"

అంటూ "పాప ఏడ్చింది" అలవాటు కొద్దీ చటుక్కున అనేసి నాలుక్కర్చు కున్నాడు ఆనందరావు సూపర్నెంట్ దగ్గర కూడా చివాట్లు తినక తప్పలేదు

విచారంగా సీట్లో కూర్చుని ఫైల్లో ఏదో గాలుకుతుంటే లేడీ టైపిస్టు మెల్లకళ్ళ సులోచన వయ్యారంగా నడుస్తూ వచ్చి స్టైపోల్స్ మడతపడి

ఆనందరావు టేబుల్ ముందు కూల బడిపోయింది. ఆమె చేతిలోని కాగితా లు చెల్లాచెదరుగా పడిపోతే "చ్చొ చ్చొచ్చో" అంటూ ఆనందరావు ఆ కాగితాలన్నీ ఏరసాగాడు. అంతలోనే ఏదో అడ్వర్టయిజ్ మెంట్ గుర్తొచ్చి హుషారుగా అడిగాడు "రానా ఇంటి దాకా"

అంతే మెల్లకళ్ళ సులోచన కొట్టిన దెబ్బకి గూబ గుయ్యిమని కళ్ళముందు నక్షత్రాలు కనిపించాయి ఆనందావుకి.

ఉసూరుమంటూ ఆనందరావు ఇంట్లో అడుగుపెట్టేసరికల్లా "కూర లు—తారలూ" శీర్షికన ప్రముఖ హీ రోయిన్ అప్పల నర్సమ్మగారితో పరి చయ కార్యక్రమం. ఇందులో

హీ రోయిన్ అప్పలనరసమ్మగారు ఇం ట్లో వున్నప్పుడు ఎలాంటి కూరలు వండుతారు, ఎలా తింటారు మున్నగు ఆసక్తికరమైన విషయాలు విషయాలు తెలుసుకుందాం. పెదాల్ని

చెవులదాకా సాగదీసి నవ్వుతూ చెబు తోంది టీవి అనౌన్సరు. అంతలోనే స్పాన్సరర్ల ప్రకటనలు మా కంపెనీ వంకాయల్నే కొనండని ఒకడూ, మా కంపెనీ బీరకాయల్ని వాడండని ఒకడూ మా కంపెనీ పురుగుమందు లు వాడితే కూరలురుచిగా వుంటా యని ఒకడూ.

"నేనొండితే కూరలు రుచిగా లేవని అషోరిస్తుంటారుగా ఆ మం దేదో తేరాదూ అదివేసి వండుతాను" లోపల్నుంచి వస్తూ అంది కమల.

ఆనందరావు జుట్టు పీక్కుంటూ టీవీ కట్టెయ్యబోయాడు.

"హయ్యో టీవీ ఆపకండి' అరిచి ంది కమల. ఠక్కున ఆగిపోయాడు ఆనందరావు.

"ఇదిగో టీ తీసుకోండి" టీ కప్పు అందించింది కమల.

"వద్దు ఈ టీలో రుచిలేదు, రుచుంటే చిక్కదనంలేదు, అచ్చం టీవిలోలాగే అన్నాడు ఆనందరావు.

"అలాగా" ఆనందరావు చెవి పట్టుకుని గాట్టిగా మెలితిప్పింది కమల "ఇప్పుదుందా రుచి"అంటూ.

"ఒ ఉందీ" అంటూ గటగట టీ తాగేసాడు ఆనందరావు.

"హయ్యో నా మతిమండ చెప్పడ మే మరిచాను. మన కిట్టిగాడేం చేసాడో తెలుసాండి. పక్కవాళ్లింటికి ఓ అమ్మాయి సైకిల్ మీదొచ్చింది.ఆ సైకిల్ చూడగానే మన కిట్టిగాడు

బోబోసక్ చక బోబోషం అని అరుస్తూ సైకిల్ తొక్కుకు వెళ్లిపో యాడండి. వెధవ ఎక్కడికెళ్లాడో ఇంకా రావేలేదు" అదేదో ఘనకార్యం లాగా మురిసి ముక్కలవుతూ చెబుతో ంది కమల.

తల పట్టుకున్నాడు ఆనందరావు.

అంతలో కిట్టిగాడు సైకిల్ని ఏ పార్టుకా పార్టుగా భుజానికి తగిలించు కుని వచ్చాడు. వాడి వంటిమీద అక్కడక్కడ దెబ్బలు కూడా ఉన్నా య్. ఆ సైకిలమ్మాయికి ఏడుపు మొహంతో ఏడొందలిచ్చి పంపించా డు ఆనందరావు.

మరుసటి రోజు ఆనందరావు స్నేహితులు ఇరుగుపొరుగులు అంద రూ కూర్చుని టీవీ చూస్తున్నారు. టీవీలో నిరోధ్ అడ్వటయిజ్ మెంట్ వస్తోంది.

"నిరోధంటే ఏంటి డాడీ" కిట్టి గాడు సడన్‌గా అడిగేసరికి ఆనందరా వు సిగ్గుతో చితికిపోయాడు.


"ఛ నోర్మూయ్ వెధవా" అం టూ కసిరాడు.

"ఆ నాకు తెలుసులే.. కడుపు రాకుండా ఉండడానికి.. ఇంకేమో ఎయిడ్స్‌రాకుండా ఉంటానికి వాడతా రంటగా' టింకూ చెప్పింది" నవ్వు తూ అన్నాడు కిట్టిగాడు.

ఆ మరుసటి రోజునే టీవీని రిక్షాలో వేసుకెళ్లి వామనరావుకి ఇచ్చేసా డు ఆనందరావు.

"సెకండ్‌హాండ్‌కి అమ్మేసి నీ వాయిదాలు జమ చేసుకోరా బాబ్బా బూ నన్నీ చిత్రహింసలనుంచి విముక్తి చెయ్యరా నీకు పుణ్యముంటుంది!!!" భోరుమన్నాడు. ●








విల్లు

"మీ ఆస్తిపాస్తులు ఎవరిపేర రాయమంటారురాజారావ్‌గారూ?"

"అప్పుల వాళ్లకి వ్రాసేయండి లాయర్‌గారు..."

—సాయిగంగాధర్ చామర్తి (విజయవాడ)

